నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# నల్లగొండ

గురువారం 26 అక్టోబర్ 2023
THURSDAY, OCTOBER 26, 2023 | NALGONDA | పేజీలు PAGES : 12




# నేడు మునుగోడుకు సీఎం కేసీఆర్



## ప్రజా ఆశీర్వాద సభకు సర్వం సిద్ధం

4లో..

### మధ్యాహ్నం 3 గంటలకు బహిరంగ సభ

### స్వచ్ఛందంగా తరలివచ్చేందుకు జనం ఆసక్తి

మునుగోడు అభివృద్ధి ప్రదాత, బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ పర్యటనకు సర్వం సిద్ధమైంది. మునుగోడు కేంద్రంగా గురువారం జరుగనున్న బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ పాల్గొననున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు వనపర్తి నుంచి హెలికాప్టర్‌లో నేరుగా మునుగోడుకు చేరుకోనున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా నియోజకవర్గ ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రసంగించనున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఘన స్వాగతం పలుకడం కోసం ప్రజలు పెద్దఎత్తున స్వచ్ఛందంగా తరలివచ్చేందుకు సిద్ధమయ్యారు. ఇప్పటికే సభకు క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులు విస్తృతంగా ప్రచారం కల్పించడంతో విశేష స్పందన లభిస్తున్నది. ఆ మేరకు ఏర్పాట్లు కూడా పూర్తిస్థాయిలో చేశారు. సభ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రజలు పెద్దసంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.

*– నల్లగొండ ప్రతినిధి, అక్టోబర్ 25(నమస్తే తెలంగాణ)/మునుగోడు*

# బీఆర్ఎస్‌తోనే మునుగోడుకు మహర్దశ

## స్వరాష్ట్రంలోనే అభివృద్ధి అడుగులు

### ఫ్లోరైడ్ రహిత నియోజకవర్గంగా అవతరణ

మధ్య పేజీల్లో..




చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం గ్రీన్ ఇండస్ట్రియల్ పార్కులో ఏర్పాటు చేసిన కామన్ ఫెసిలిటీ సెంటర్

- డిండి ఎత్తిపోతలతో సాగునీటికి శాశ్వత పరిష్కారం
- గ్రీన్ ఇండస్ట్రియల్ పార్క్‌తో పారిశ్రామిక ప్రగతి
- రూ.4,500 కోట్లతో మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి
- ఉప ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీకి కార్యరూపం
- సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభపై సర్వత్రా ఆసక్తి
- అభిమాన నేతకు ఘన స్వాగతం పలికేందుకు సిద్ధమైన మునుగోడు ప్రజలు


